సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 326 పేజీలు: 6 శనివారం 12 -4-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



నా తల్లి బాధ చూసి 'దీపం' తెచ్చా..

# రేపో, ఎల్లుండో 'తల్లికి వందనం'

## వారి రక్షణకు అతి త్వరలో ప్రత్యేక చట్టం: చంద్రబాబు

- సబ్‌కమిటీ నివేదిక రాగానే చేస్తాం.. స్థానిక సంస్థల్లో మళ్లీ 34% కోటా
- బీసీ సబ్‌ప్లాన్ కింద ఈ ఏడాది రూ.48 వేల కోట్ల ఖర్చు
- బీసీ హాస్టళ్లకు రూ.4,500 కోట్లు.. 5,720 మందికి డీఎస్సీ శిక్షణ
- ఇంటిపైనే విద్యుదుత్పత్తికి బీసీలకు కూడా సౌర ఫలకలు
- వారు ఇళ్లు కట్టుకుంటే అదనంగా రూ.50 వేల సబ్సిడీ

2లో

విజయవాడ: తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉన్న బలహీనవర్గాల రక్షణ, అభ్యున్నతికి ఇప్పటికీ ఎప్పటికీ కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. వారికి పూర్తి అండగా ఉంటామని.. వారి రక్షణ కోసం త్వరలోనే చట్టం తీసుకొస్తున్నామని చెప్పారు. వారిని అన్ని వర్గాలతో సమానంగా.. అవసరమైతే అందరికంటే ముందుండే విధంగా తయారు చేయడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం

# మాది సబ్ కా వికాస్ వారిది పరివార్ కా వికాస్

- ప్రతిపక్షాలపై మోదీ మండిపాటు
- బీజేపీకి అధికార కాంక్ష అసలే లేదని స్పష్టీకరణ
- వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన

వారణాసి/అశోక్‌నగర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై మరోసారి విరుచుకుపడ్డారు. ఆ పార్టీలు కేవలం సొంత కుటుంబాల బాగు కోసమే అధికారం దక్కించుకోవడానికి ఆరాట పడుతున్నాయని విమర్శించారు. బీజేపీ విధానం 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్'అయితే విపక్షాల విధానం 'పరివార్ కా సాత్, పరివార్ కా వికాస్'అని ధ్వజమెత్తారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమంతోపాటు దేశ సమగ్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు.

2లో





# ఫ్యూచర్ సిటీ మెట్రోకు డీపీఆర్

- వెంటనే సిద్ధం చేయాలని సీఎం ఆదేశం
- అనుమతులను వేగవంతం చేయాలని సూచన
- వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్టు
- రహదారులకు భూ సేకరణపై దృష్టి పెట్టండి
- ఆర్ఆర్ఆర్, రహదారులు, మెట్రోపై సమీక్షలో రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేర మెట్రోరైలు ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతోందని, నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట వరకు పొడిగించాలని సూచించారు. అందు కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ (ఆర్ఆర్ఆర్), జాతీయ రహదారులకు

- మిగతా 2వ పేజీలో



## తమిళనాట అన్నాడీఎంకే-బీజేపీ మళ్లీ పొత్తు

- పళనిస్వామి సారథ్యంలో పనిచేస్తాం: అమిత్ షా
- ఆర్ఎస్ఎస్ నేత, ఆడిటర్ గురుమూర్తి సలహాతో పొత్తుపై హుటాహుటిన కేంద్ర మంత్రి ప్రకటన
- పళని డిమాండ్‌తోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి అన్నామలై తొలగింపు
- కొత్త సారథిగా నాగేంద్రన్ నియామకం

2లో




2లో

## కమనీయం కోదండరాముని కల్యాణోత్సవం

- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి దంపతులు
- సంప్రదాయ పంచెకట్టుతో ఆలయ ప్రవేశం
- తిరుమల నుంచి మైథిలికి స్వర్ణకిరీటం..
- రామచంద్రుడికి యజ్ఞోపవీతం కానుకలు

# మాకే నకిలీ కాపీలు సమర్పిస్తారా

- ప్రైవేట్ వ్యక్తి తాహెర్ ఖాన్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- పోలీసులకు ఫిర్యాదు చేయాలని రిజిస్ట్రార్‌కు ఆదేశం
- ఈ అంశంపై సిట్‌ను ఏర్పాటు చేయాలని సర్కారుకు స్పష్టీకరణ
- 100 ఎకరాల భూ వివాదంలో ధర్మాసనం చర్యలు



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని దాదాపు 100 ఎకరాల భూమికి సంబంధించి అనుకూల ఉత్తర్వులు పొందడం కోసం న్యాయస్థానం ఇచ్చిందంటూ నకిలీ ఆదేశాల కాపీలను తమకు సమర్పించడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ప్రైవేట్ పార్టీపై చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్%-%1)కు స్పష్టం చేసింది. మొత్తం ఈ అంశంపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ భూములకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులందరికీ ఆదేశాలు ఇచ్చేలాగా విషయాన్ని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లాలని రిజిస్ట్రార్‌కు సూచించింది. సాధారణ ప్రజలు ఆ భూములను కొనకుండా హైకోర్టు వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలని తెలిపింది. సదరు భూమిపై యథాతథ స్థితి ఉత్తర్వులు అమల్లో ఉంటాయని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

- మిగతా 2వ పేజీలో



## ఏం తమాషా చేస్తున్నారా?

- ఎంపీగా చేశా.. పోలీస్ అధికారిని మీడియా ఎదుట హాజరు వ్యవహారంలో రెచ్చిపోయిన మాజీ ఎంపీ
- ఎస్పీ కార్యాలయం వద్ద చిందులు
- గుంటూరు కోర్టు వద్ద ఏఎస్పీపై రంకెలు

గుంటూరు: వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వరుసగా రెండోరోజూ పోలీసులపై చిందులు తొక్కారు. 'తమాషా చేస్తున్నారా' అంటూ

# దేశాన్ని, బ్యాంకులను మోసగించిన రేవంత్ సర్కార్

- కంచ గచ్చిబౌలి భూముల పేరిట రుణం
- హక్కు పత్రాలు చూడకుండానే రుణమిచ్చిన 'ఐసీఐసీఐ'
- బీజేపీ ఎంపీ సహకారంతో స్కాంకు తెరలేపిన సీఎం
- ప్రధానికి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం



హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ విధ్వంసంతో పాటు రూ.10 వేల కోట్ల బడా ఆర్థిక మోసం కూడా జరిగిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఆ భూముల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి ఈ కుంభకోణానికి తెరతీశారన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ సర్కారు రిజర్వ్ బ్యాంకును, బ్యాంకులను, దేశాన్ని మోసం చేసిందని పేర్కొన్నారు. భూమిపై ఎలాంటి యాజమాన్య హక్కులు లేకుండానే టీజీఐఐసీ ఆ భూమిని ఐసీఐసీఐ బ్యాంకుకు ఎలా తనఖా పెట్టింది? సేల్ డీడ్ కూడా లేని

- మిగతా 2వ పేజీలో



# 14 నుంచి భూ భారతి

- అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రారంభం
- రవీంద్రభారతిలో సీఎం, డిప్యూటీ సీఎం ప్రారంభిస్తారు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

2లో

హైదరాబాద్ : నూతనంగా రూపొందించిన భూభారతి చట్టాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14 నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. వివిధ మండలాల్లో

# ఫ్యూచర్ సిటీ మెట్రోకు డీపీఆర్

(మొదటి పేజీ తరువాయి)

భూ సేకరణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం సీఎం సమీక్ష నిర్వహించారు. హెచ్ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్ఎస్డీఏ)ని మెట్రో విస్తరణలో భాగస్వాములను చేయాలని సూచించారు. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు సీఎంకు అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం%–%కోకాపేట నియోపోలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్–పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్–హయత్ నగర్ (7.1 కి.మీ.)ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో చేపట్టే పనులకు కేంద్రంనుంచి వేగంగా అనుమతులు వచ్చేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. వందేళ్ల వరకు అవసరాలను తీర్చేలా డ్రైపోర్టును నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రీజినల్ రింగురోడ్డు సమీపంలో అందుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని సూచించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగానికి సంబంధించి డీపీఆర్‌ను త్వరగా సమర్పించాలని ఆదేశించారు. హైదరాబాద్%–%విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి డీపీఆర్ రూపొందించాలని కేంద్ర హోంశాఖ ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌ను ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారిని ప్రతిపాదించాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణానికి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరా తీశారు. పలుచోట్ల పంటలు ఉన్నాయని, వాటికి నష్టపరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. దీంతో పంటకాలం దాదాపు పూర్తికావచ్చినందున రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. భూ సేకరణ సమస్యలపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్ల నిర్మాణం, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం పేర్కొన్నారు.

## నా తల్లి బాధ చూసి 'దీపం' తెచ్చా.. రేపో, ఎల్లుండో 'తల్లికి వందనం'

(మొదటి పేజీ తరువాయి)

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం వడ్లమానులో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమం కూడా నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ నుంచి తొలి విడతగా రూ.275 కోట్ల రుణాలను లబ్ధిదారులకు విడుదల చేశారు. బీసీ చట్టంపై ఇప్పటికే సబ్‌కమిటీ వేశామని, నివేదిక రాగానే ఆ చట్టం తీసుకొస్తామని బీసీ సబ్‌ప్లాన్ కింద ఈ ఏడాది రూ.48వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరించడంతో ఆదరణ-3 ద్వారా చేతివృత్తులు, కులవృత్తుల మనుగడకు కృషి చేస్తామన్నారు. బలహీన వర్గాల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అమరావతిలో సివిల్ సర్వీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, 500 మందికి ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ ఇచ్చేలా చూస్తామన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహాల కోసం రూ.4,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని.. పెండింగ్‌లో రూ.76కోట్లు ఉంటే వెంటనే విడుదల చేయాలని ఆదేశించానని చెప్పారు. డీఎస్సీలో ఎక్కువ మంది బీసీలు ఉత్తీర్ణులయ్యేందుకు 5,720మందికి శిక్షణ కార్యక్రమాలు పెడతామన్నారు. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. వెనుకబడిన వర్గాల్లో కులవృత్తులు పోయాయి. చేతి వృత్తులు దెబ్బతింటున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని బీసీల ఆదాయం పెంచేందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టాం. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కల్లుగీత కార్మికులకు మద్యం షాపులలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. వారికి ఫీజుల్లోనూ 50 శాతం రాయితీ కల్పించి ఎక్కువ ఆదాయం వచ్చేలా చేశాం. చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200 యూనిట్లు, పవర్‌లూమ్స్ ఉంటే 500 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. వెనుకబడిన వర్గాలు ఇళ్లు కట్టుకుంటే అదనంగా రూ.50 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీలు పైసా చెల్లించకుండా సూర్యఘర్ యూనిట్లు పెట్టుకోవచ్చు. బీసీలకు కూడా ఇంటిపైనే కరెంటు ఉత్పత్తికి సోలార్ ఫలకలు పెట్టిస్తాం. దేవాలయాల్లో పని చేసే నాయీబ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.15వేల నుంచి రూ.25 వేలకు పెంచాం. బీసీ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తున్నాం. నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్లలో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు 33శాతం కోటా పెట్టాం. సంపద సృష్టించాలి. అభివృద్ధి చేయాలి. ఆదాయాన్ని పెంచాలి. పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలి. మీకోసం ఎన్నో చేయాలనుంది. కానీ గల్లా పెట్టె ఖాళీగా ఉంది. అప్పులు తేవాలనుకుంటే ఇచ్చేవారు లేరు. నాపై ఉన్న నమ్మకంతో ఎంతోకొంత అప్పువస్తోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో 64 లక్షల మంది పేదలకు రూ.33వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నాం. ఏపీలో రూ.4వేలు ఇస్తుంటే తెలంగాణ ఇచ్చేది రూ.2,600 మాత్రమే. ఏపీలో దివ్యాంగులకు రూ.6 వేలు, కిడ్నీ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితం అయితే రూ.15 వేలు ఇస్తున్నాం. ఆ రోజున నా మానస పుత్రికగా డ్వాక్రా సంఘాలు పెట్టాను. పొదుపు ఉద్యమం నడిపా. ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలను చేసే బాధ్యత తీసుకున్నాం. నా తల్లి కట్టెల పొయ్యితో పడిన బాధ కళ్లారా చూశాను. ఆ బాధ నా చెల్లెళ్లు పడకూడదనే 1996-97లో దీపం-1 పెట్టాను. సూపర్-6 హామీలో భాగంగా దీపం-2 కింద ఏటా 3 సిలెండర్లు ఉచితంగా ఇస్తున్నాం. రేపో ఎల్లుండో తల్లికి వందనం ఇస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఇస్తాం.

# కమనీయం కోదండరాముని కల్యాణోత్సవం

కడప/రాజంపేట/:ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణం శుక్రవారం రాత్రి రమణీయంగా.. కమనీయంగా జరిగింది. రఘుకుల తిలకుడు, దశరథ తనయుడు శ్రీరామచంద్రమూర్తికి, జనక మహారాజు సుపుత్రిక జానకీదేవితో కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిండారబోసినట్లున్న పండు వెన్నెలలో, నెలరాజు సాక్షిగా.. టీటీడీ వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్య ఘోషలు, భక్తుల జయజయ ధ్వానాల నడుమ సర్వమంగళ స్వరూపుడైన శ్రీరాముడు, మహాలక్ష్మీ స్వరూపిణి సీతమ్మ మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. రాత్రి 8.10 గంటలకు టీటీడీ ఆగమశాస్త్ర పండితులు కంకణబట్టర్ రాజేశ్‌కుమార్ ఆధ్వర్యంలో మాంగల్య ధారణ ఘట్టాన్ని తిలకించిన భక్తజనుల మనసులు సంబరంతో ఉప్పొంగాయి. కల్యాణ క్రతువును ఆసాంతం చూసి ఆనందంతో పులకించారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులతో ఒంటిమిట్ట జనసంద్రమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. సంప్రదాయ పంచెకట్టులో ఆలయ ప్రవేశం చేసిన చంద్రబాబుకు వేద పండితులు, టీటీడీ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం సీఎం సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు. తిరుమల శ్రీవారి తరఫున రామయ్యకు యజ్ఞోపవీతం, అమ్మవారికి స్వర్ణకిరీటాన్ని టీటీడీ కానుకగా అందించింది. ఒంటిమిట్ట కోదండరామాలయం నుంచి సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర శుక్రవారం సాయంత్రం వైభవంగా సాగింది. కల్యాణ వేదిక వద్ద ఎదుర్కోలు ఉత్సవాన్ని వీక్షించిన భక్తులు ఆనందపరవశులయ్యారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఎదురెదురుగా ఉంచి పూలమాలలు మార్చుకునే ఈ ఉత్సవం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. అమ్మవారి తరఫున ఆచార్య చక్రవర్తుల రంగనాథ్, స్వామివారి తరఫున ఆచార్య ఆకెళ్ల విభీషణశర్మ పాల్గొన్నారు. దారిపొడవునా శ్రీవారి సేవకుల కోలాటాలు, నృత్యాలు, భజనలతో కోలాహలం నెలకొంది. భక్తకోటి చేసిన రామనామ స్మరణలతో ఏకశిలానగరం మార్మోగింది.

## మాది సబ్ కా వికాస్ వారిది పరివార్ కా వికాస్

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీకి అధికార కాంక్ష లేదని స్పష్టంచేశారు. విపక్ష నాయకులు స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా అధికారం కోసం పాకులాడుతూ రాత్రి పగలు రాజకీయ క్రీడల్లో మునిగితేలుతున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ శుక్రవారం తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఇందులో 130 తాగునీటి పథకాలు, 100 అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, ఒక పాలిటెక్నిక్ కాలేజీ, డిగ్రీ కాలేజీ తదితరాలు ఉన్నాయి. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటిదాకా మోదీ వారణాసికి రావడం ఇది 50వ సారి. నగరంలో బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు నివాళులర్పించారు. వారు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ప్రాంతం గతంలో పూర్తిగా వెనుకబడి ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదేళ్లలో ఎంతగానో అభివృద్ధి సాధించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాశీ నగరం ఇప్పుడు ఈ ప్రాంతానికి ఆరోగ్య రాజధానిగా మారిందన్నారు. ఇక్కడ అత్యుత్తమ వైద్య చికిత్స లభిస్తోందని హర్షం వ్యక్తంచేశారు. 70 ఏళ్లు దాటినవారికి ఉచితంగా చికిత్స అందించడానికి ఆయుష్మాన్ వయ్ వందన కార్డులు పంపిణీ చేస్తున్నామని, అత్యధికంగా వారణాసిలో 50 వేల మందికి ఈ కార్డులు ఇచ్చామని తెలిపారు. కాశీ కేవలం ప్రాచీన నగరమే కాదు, ప్రస్తుతం ప్రగతిశీల నగరంగా మారిందని పేర్కొన్నారు. కాశీ%–%తమిళ సంగమం గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2036లో వారణాసిలో ఒలింపిక్ క్రీడలు నిర్వహించాలన్న ఆలోచన ఉందని తెలిపారు. అందుకోసం కార్యాచరణ మొదలైందన్నారు. ఈ క్రీడల్లో పతకాలు సాధించడానికి ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని వారణాసి యువతకు పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రధాని మోదీ శుక్రవారం ఉదయం వారణాసికి చేరుకున్న తర్వాత.. ఇటీవల యువతిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ఆరా తీశారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## దేశాన్ని, బ్యాంకులను మోసగించిన రేవంత్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

భూమికి బ్యాంకు ఎలా రుణం ఇచ్చింది? ఇది మోసం కాదా? అని ఆయన ప్రశ్నించారు. భూ యాజమాన్య హక్కు ఎవరిదో తెలుసుకోకుండానే రూ.10 వేల కోట్ల రుణమిచ్చిన ఐసీఐసీఐ బ్యాంకు తన విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్టమెంట్ అనే కంపెనీ రేవంత్‌రెడ్డికి బ్రోకరిజం చేసిందని, దీని వెనక బీజేపీ ఎంపీ హస్తం ఉందని ఆరోపించారు. ఇందుకుగాను సదరు కంపెనీకి రూ.169.84 కోట్లు లంచం ఇచ్చారని విమర్శించారు. కంచ గచ్చిబౌలి భూములపై కోర్టు తీర్పు అనంతరం టీజీఐఐసీకి ఆ భూములు అప్పగిస్తున్నట్లు జీవో మాత్రమే ఇచ్చారన్నారు. సేల్ డీడ్, మ్యుటేషన్ చేయలేదని, భూములకు హక్కుదారుగా నిర్ధారించలేదని చెప్పారు.దతనది కాని భూమిని బ్రోకర్ కంపెనీ మాట విని, టీజీఐఐసీ తాకట్టు పెట్టిందని ఆరోపించారు. ఈ మోసానికి టీజీఐఐసీతో పాటు పరిశ్రమల శాఖ కార్యదర్శిని జైల్లో పెట్టొచ్చని తెలిపారు. సీఎం రేవంత్, ఐసీఐసీఐ బ్యాంకు, బ్రోకర్ సంస్థ పాత్రపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకోకపోతే రేవంత్ సర్కారు మరో 60 వేల కోట్ల భూదోపిడీకి పాల్పడుతుందన్నారు. బీకన్ ట్రస్టీషిప్, ట్రస్ట్ అడ్వైజర్స్ సంస్థలపై వెంటనే నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ లెక్కల ప్రకారం కంచగచ్చిబౌలి ప్రాంతంలో గజం విలువ రూ.26,900 అని.. అంటే 400 ఎకరాలకు రూ.5,239.84 కోట్లు మాత్రమేనని, మరోవైపు అక్రమ మార్గంలో రుణం పొందేందుకు రెవెన్యూ శాఖ ఆ భూమి విలువ 30 వేల కోట్లు అని చెప్పుకొందని విమర్శించారు. ప్రభుత్వం, బ్రోకర్ సంస్థ, ఐసీఐసీఐ బ్యాంకు కుమ్మక్కై ఆ భూమికి లేని విలువను ఉన్నట్లుగా చూపి రూ.10 వేల కోట్ల రుణం తీసుకున్నారని తెలిపారు. అక్కడ భూమి విలువ ఎకరా రూ.75 కోట్లని జీవో ఇచ్చారని, దానిప్రకారం తొలుత రూ.30 వేల కోట్లని, తర్వాత 20 వేల కోట్లని చెప్పారని.. చివరికి ఆ భూమి విలువను రూ.16 వేల కోట్లకు కుదించి తన వాళ్లకు కట్టబెట్టడానికి రేవంత్ కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. కంచ గచ్చిబౌలిలోని ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని.. సుప్రీం కోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని కేటీఆర్ అన్నారు.

## ఏం తమాషా చేస్తున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

అదుపులో ఉన్న నిందితుడు చేబ్రోలు కిరణ్‌పై దాడి చేసేందుకు మాధవ్ ప్రయత్నించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనతోపాటు దాడిలో పాల్గొన్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కిరణ్‌ను మీడియా ముందు ప్రవేశపెట్టినట్లే మాధవ్ తదితరులనూ ప్రవేశపెట్టాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల మాధవ్‌ను మినహాయించి, మిగిలిన ఐదుగురిని మాత్రమే మీడియా ఎదుట హాజరుపరిచారు. అయితే, అప్పటికే పోలీసులపై గోరంట్ల మాధవ్ వీరంగం చేశారు. "ఏం తమాషాలు చేస్తున్నారా? దోపిడీ దొంగనా నేను? దేశానికి ఎంపీగా చేశా.. పోలీస్ ఆఫీసర్‌ని.... ఏమనుకుంటున్నారు...?" అంటూ రెచ్చిపోయారు. అసలు ఏమనుకుంటున్నారంటూ పోలీస్ అధికారులపై హెచ్చరిక స్వరం వినిపించారు. అనంతరం మాధవ్ సహా నిందితులందరినీ పోలీసులు కోర్టుకు తీసుకెళ్లారు. మాధవ్ తీరును గుంటూరు ఎస్పీ సతీశ్‌కుమార్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కోర్టు నుంచి నిందితులను బలవంతంగానైనా పోలీస్ కార్యాలయానికి తీసుకురావాలంటూ వారు ఆదేశాలిచ్చాయి. దీంతో పోలీసు అధికారులు... నిందితులను తిరిగి తీసుకువచ్చేందుకు సిబ్బందిని పంపారు. కోర్టు నుంచి తిరిగి పోలీస్ కార్యాలయానికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించిన పోలీసులపై మాధవ్ విరుచుకుపడ్డారు. అడ్మిన్ ఏఎస్పీ రమణకుమార్‌తో వాగ్వాదానికి దిగారు. అక్కడ ఉన్న వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, పేర్ని నాని తదితరులు జోక్యం చేసుకుని పోలీసులతో మాట్లాడుతుండగా.. మాధవ్ హడావుడిగా కోర్టు హాల్లోకి వెళ్లిపోయారు. దీంతో పోలీసులు వెనుతిరిగారు.

## మాకే నకిలీ కాపీలు సమర్పిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని సర్వే నంబర్లు 661, 662, 663, 664, 720, 721, 724, 725, 726, 727, 728, 729, 730, 731, 732, 775లోని భూ వివాదంపై సివిల్ కోర్టులో సూట్ దాఖలైంది. ఈ కేసులో హైదరాబాద్‌లోని జహానుమాకు చెందిన మహమ్మద్ తాహెర్ ఖాన్‌కు అనుకూలంగా సివిల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ హెచ్ఎండీఏ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసింది. ఈ కేసు గత విచారణ సందర్భంగా ప్రైవేట్ పార్టీ దాఖలు చేసిన కోర్టు ఆదేశాల కాపీ కల్పితమని ధర్మాసనం గుర్తించింది. జస్టిస్ ఎన్‌డీ పట్నాయక్ నేతృత్వంలోని బెంచ్ 1988 ఏప్రిల్ 29న ఆ ఉత్తర్వులు జారీ చేసినట్లు కాపీలో ఉండటాన్ని జస్టిస్ వినోద్‌కుమార్ గమనించి దాన్ని తప్పుడు కాపీగా తేల్చారు. 1988లో తాను న్యాయవాదిగా చేరానని.. అదే సంవత్సరం డిసెంబర్ 28న ఎన్‌డీ పట్నాయక్ న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారని చెప్పారు. ఏప్రిల్‌లో ఉత్తర్వులు జారీ చేసే పరిస్థితే లేదన్నారు. అలాగే ప్రైవేట్ పార్టీలు సమర్పించిన ఇతర డాక్యుమెంట్లు, కాపీలు కూడా నకిలీవేనని న్యాయమూర్తి గుర్తించారు. దీనిపై విచారణ చేపట్టి నివేదిక సమర్పించేందుకు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్%–%1)ను నియమించారు. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి ఇచ్చినట్లు సమర్పించిన మరో ఉత్తర్వుల కాపీ కూడా కల్పితమేనని రిజిస్ట్రార్ తేలుస్తూ గత నెల సీల్డ్ కవర్‌లో నివేదిక అందజేశారు. ఈ నివేదికను పరిశీలించిన జస్టిస్ తడకమల్ల వినోద్‌కుమార్, జస్టిస్ పి. శ్రీసుధ ధర్మాసనం శుక్రవారం అప్పీల్‌పై మరోసారి విచారణ చేపట్టింది. హెచ్ఎండీఏ తరఫున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపించారు. కల్పిత ఉత్తర్వుల కాపీలను సమర్పించడాన్ని ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది. ప్రైవేట్ పార్టీపై క్రిమినల్ చర్యలకు ఆదేశిస్తూ భూములపై స్టేటస్‌కో ఆదేశాలు జారీ చేసింది.

## తమిళనాట అన్నాడీఎంకే-బీజేపీ మళ్లీ పొత్తు

చెన్నై: దక్షిణాదిపై దృష్టి పెట్టిన బీజేపీ.. వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. కర్ణాటకలో అధికారం కోల్పోయిన దరిమిలా.. ఏపీలో టీడీపీ, జనసేనలతో కలిసి పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కమల నాథులు ఇప్పుడు తమిళనాడుపైనా ఇదే వ్యూహంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. నిన్న మొన్నటి వరకు ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లేందుకు ప్రయత్నించినా.. త్రిభాషా ఉద్యమం, నీట్, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక విషయాల్లో అధికార డీఎంకే పార్టీ బీజేపీని కేంద్రంగా చేసుకుని రాజకీయ యుద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఒంటరి పోరు ఏ విధంగానూ సరికాదని గ్రహించిన బీజేపీ అగ్రనాయకత్వం.. తమిళనాడు ప్రధాన ప్రతిపక్షం, ఒకప్పటి మిత్ర పక్షం.. అన్నాడీఎంకేతో చేతులు కలిపింది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అన్నాడీఎంకే-బీజేపీల మధ్య పొత్తు ఖరారైంది. సాక్షాత్తు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెన్నై వచ్చి అన్నాడీఎంకే నేతలతో చర్చించిన తర్వాత ఈ పొత్తును ఆయనే స్వయంగా ప్రకటించారు. అంతేకాదు, నేరుగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి(ఈపీఎస్) నివాసానికి వెళ్లిన అమిత్ షా.. ఈపీఎస్ కుటుంబంతో కలిసి తేనీరు సేవించారు. .

## 14 నుంచి భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)

రూ.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అమలుచేసిన ధరణిని బంగాళాఖాతంలో కలిపి రైతులకు మేలుచేసేలా భూభారతి చట్టాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూభారతి చట్టాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ చట్టం రాష్ట్ర చరిత్రలో ఓ మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. 14న భూ భారతి పోర్టల్‌ను సీఎం ప్రారంభిస్తారని రెవెన్యూశాఖ వర్గాలు కూడా తెలిపాయి.

మణుగూరు టౌన్: 'కమ్మటి భోజనం పెట్టావు అక్కయ్యా.. నీ కష్టం నేను చూడలేకపోతున్నా... ఈ నెలాఖరులోగా నీకు ఇల్లు మంజూరు చేస్తా.. మూడు నెలల్లో ఇల్లు కట్టుకోండి.. మళ్లీ వస్తాను'అంటూ వంకా ముకేందర్ కుటుంబ సభ్యులకు మంత్రి పొంగులేటి భరోసా కల్పించారు. మణుగూరు పర్యటన సందర్భంగా కూనవరంలో సన్నబియ్యం లబ్ధిదారుడు ముకేందర్ నివాసంలో సన్నబియ్యంతో శుక్రవారం భోజనం చేశారు. ముకేందర్ కుటుంబ సభ్యులకు మంత్రి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా 'మీకు ఏం సాయం కావాలి'అని పొంగులేటి ప్రశ్నించగా.. ఇల్లు, పిల్లలకు ఉద్యోగాలు లేవని, తమ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని కుటుంబ పెద్ద శివలక్ష్మి కన్నీటి పర్యంతమైంది.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
3
# ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 12 -4-2025



## మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు

చీడికాడ అస్త్రం ప్రతినిధి: అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల నియోజకవర్గం, చీడికాడ మండలంలో జైతవరం గ్రామంలో, మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. సచివాలయం ఉద్యోగస్తులు అందరూ కలిసి పూలమాలలు అలంకరించారు. అనంతరం మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘసంస్కర్ణకర్త సామాజికవేత్త స్త్రీ విద్య కోసం ఎంతో పాటు పడ్డారని సమాజంలో అస్పృశ్యత నివారణ కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ రాజకీయ చరిత్రలో 50 సంవత్సరాలు పార్లమెంట్లు ఏలిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వీరిద్దరూ కూడా మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా నడిచారని మనందరం అదే బాటలో నడవాలని అన్నారు. హార్టికల్చర్ అసిస్టెంట్ అప్పన్న రమణబాబు, మహిళా పోలీస్ బెహరా సుధారాణి, వైద్య సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ను కలిసిన గుమ్మడి శ్రీరామ్



చీడికాడ అస్త్రం ప్రతినిధి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులుజన సేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ను.అనకాపల్లి జిల్లా జనసేనా కన్వీనర్ ,మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండల వాకపల్లి గ్రామస్థుడు గుమ్మడి శ్రీరామ్ మర్యాద పూర్వకంగా కలిశారు.అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలు,పరిస్థితి పవన్ దృష్టికి తీసుకు వెళ్లివివరించారు. ఈ కార్యక్రమం లొ జనసేన పార్టీ మాడుగుల నియోజక వర్గ సీనియర్ నాయకులు ముర్రు ఈశ్వర్., దేవరాపల్లి మండల ఆధ్యక్షులు రామునాయుడు, మండల కార్యదర్శి కోమరహేమంత్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష తేదీ మార్పు: పిన్సిపాల్ వెంకటలక్ష్మి




చీడికాడ అస్త్రం ప్రతినిది: ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2025 - 26 విద్యా సంవత్సరములో 6 వ తరగతిలోనికి ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్ష తేదీ 20.04.2025 నుండి 21.04.2025 నకు వ మా ర్చ బ డి ం ద ని మండలంలోని మంచాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తేదీ 09.04.2025 ఆంధ్రప్రదేశ్ లోని 164 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2025-2026 విద్యా సంవత్సరమునకు '6' వ తరగతి లో విద్యార్థులను చేర్చుకొనుటకై తేది.20.04 .2025 (ఆదివారము) నాడు రాష్ట్రవ్యాప్తముగా జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం సందర్భంగా తేది.21.04.2025 నకు మార్చబడినదనీ. కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్నవో ఆ పాఠశాలల యందే 21.04.2025 న ఉ.10-00 గం.ల నుండి ఉ. 12-00 గం. ల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజరుకాగలరు. విద్యార్థులు హాల్ టికెట్స్ ని www.cse.ap.gov.in or www.apms.apcfss.in వెబ్ సైట్స్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చుని ఆమె తెలిపారు.

# గిరిజన ప్రాంతాల్లో పక్కదారి పట్టిన జలజీవన్ మిషన్ పనులు

### ఎగు సోలామలలో త్రాగునీరు నీటి కష్టాలు

### బీజేపీ మైనారిటీ మోర్ఛా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక





పాడేరు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ వై సోలామల గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి కల్పించే పథకం వై సోలామల గ్రామంలో నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహారం బట్టబయలు అయ్యిందని బీజేపీ మైనారిటీ మోర్ఛా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ ఆరోపించారు, శుక్రవారం బిజెపి అధిష్టానం పిలుపు మేరకు గాం చలో కార్యక్రమంలో బీజేపీ యువ మోర్ఛా జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్యకొండబాబు , బీజేపీ మైనారిటీ మోర్ఛా జిల్లా అధ్యక్షుడు రాస పాపిడీ రాజు తో కలసి బీజేపీ గాం చలో కార్యక్రమంలో రవికుమార్ పాఎల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పదకాలు పై గ్రామస్తులు తో చర్చించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గిరిజన ప్రాంతాల్లో 1005 వెయ్యా కోట్ల రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు అని తెలిపారు, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తున్నారు,పేదలకు ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారు అని తెలిపారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను పేదలకు అందుతుందా లేదా అని పరిశీలించడానికి బీజేపీ గాం చలో కార్యక్రమంలో వై సోలమల గ్రామాన్ని నేడు బీజేపీ నేతలు సందర్శించడం జరిగింది ఆయన తెలిపారు,ఈ సందర్భంగా గ్రామస్తులు తమకు త్రాగునీరు పథకాలను వై సొలమల గ్రామంలో గత ప్రభుత్వం సరిగా దృష్టి పెట్టక ఎక్కడ పైపులు అక్కడే ఉన్నాయి అని తెలిపారు,ఐయితే గ్రామంలో జలజీవన్ మిషన్ కోసం కొండ పై మూడు యెల్ల క్రితం మంచినీటి సౌకర్యం కోసం ట్యా%శీ%కు నిర్మాణం చేసి మోటారు కు అనుసంధానం చేయకుండా వదిలేశారు, గ్రామస్తులుతో దీన్ని తాము పరిశీలించి అధికారులు దృష్టిలో పెట్టి జలజీవన్ మిషన్ పథకం అమలుకు కృషి చేస్తానని గ్రామస్తులు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్ఛా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రమణ, స్థానిక మహిళలు గ్రామ వార్డు మెంబర్ తదితరులు హాజరయ్యారు.

# జోరుగా కలప రవాణా అయినా స్పందించే వారే లేరా?

### ఏటువంటి అనుమతులు లేకుండా భారీ వృక్షాలను నరికి తరలిస్తున్న వైనం!

### పట్టించుకోని అటవీ శాఖ చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ?



చీడికాడ అస్త్రం ప్రతినిధి: మండలం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా విలువైన కలప అక్రమ రవాణా జరుగుతున్న రెవెన్యూ శాఖ కానీ అటవీ శాఖ కానీ స్పందించకపోవడం విచారకరం. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని పలు గ్రామాల నుండి టేకు ,నేరేడు ,చింత, మామిడి, వంటి కలపను అక్రమార్కులు నిత్యం సాయంత్రం పూట ట్రాక్టర్లలో లోడు చేసి పోలీస్ స్టేషన్ రెవెన్యూ కార్యాలయాల ఎదురుగా తరలించకపోతున్న అధికారులు స్పందించకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లి వెతుతున్నాయి. వాల్టా చట్టం అమలు కాకపోవడం, అధికారులు స్పందించకపోవడంతో కలపను అక్రమార్కులు తరలించి విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్న సంఘటనలు ఈ మండలంలో జోరుగా జరుగుతున్నాయి. ఆడవాళ్ళ నుండి తరలిస్తున్న కలపను సైతం అటవీశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అక్రమార్కులు జోరుగా తరలించకపోతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. చీడీకాడ మండలంలో 4 సామిల్లులు ఉండటం తో అక్రమార్కులు కలపను తరలించి కార్పెంటర్లకు కలప కావలసిన వారికి సైజుల ప్రకారం కోయించి విక్రయిస్తున్నారు. సామెల్లులపై దాడి చేయాల్సిన అటవీశాఖ మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారనె ఆరోపణలు లేకపోలేదు. శుక్రవారం సాయంత్రం చీడికాడ మంచాల మధ్య నుండి ట్రాక్టర్ లో భారీ టేకు కలప చీటీ కాడ తహసిల్దార్ కార్యాలయం ఎదురు నుండి వ్యాపారస్తులు తరలించుకుపోయారు. ప్రధాన రహదారి గుండా ట్రాక్టర్లలో కలప తరలిస్తున్న ఉద్యోగులు అధికారులు చూసిన చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ విషయమై అటవీ శాఖకు చెందిన ఉద్యోగులకు సమాచారం అందించిన స్పందించలేదనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కలప రవాణాను అరికట్టి నిబంధనలను అమలు చేయాలని, వాల్టా చట్టాన్ని అమలు పరచాలని, పర్యావరణాన్ని కాపాడాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కనిగిరి అస్త్రం ప్రతినిధి : మండలంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హనుమంతునిపాడు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మురహరి నర్సయ్య జ్యోతిరావు పూలే వ్యవహరించిన తీరును ఆయన ఆశయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కత్తి విజయ్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడవరం షుగర్ ఫ్యాక్టరీ కి నిధులను రప్పించండి: సిపిఐ జాతీయ కార్యదర్శికి వినతి



నర్సీపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: అనకాపల్లి జిల్లా చోడవరం చక్కెర కర్మాగారానికి నిధులు రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ సిపిఐ జాతీయ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు.నర్సీపట్నంలో శుక్రవారం జరిగిన సదస్సు కు వచ్చిన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె .నారాయణ కి అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డి పల్లి అప్పలరాజు వినతి పత్రం ఇచ్చి చోడవరంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ పూర్తిగా నష్టాలు బాటలో ఉందని అక్కడ ఉన్న యాజమాన్యం పూర్తిగా రైతుకు కార్మికులకు బకాయిలవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని, కనీసం క్రషింగ్ చేయడానికి సరైన సామర్థ్యం లేకుండా నిరంతరం ఫ్యాక్టరీ ఆగిపోయే పరిస్థితికి తీసుకొచ్చిన మేనేజింగ్ డైరెక్టర్ తీరుపై స్పందించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టి షుగర్ ఫ్యాక్టరీ కి పెట్టుబడి సాయం కింద 32 కోట్లు విడుదల చేసే విధంగా కృషిచేసి ముఖ్యమంత్రి నుండి నిధులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సీత బెన్నం నాయుడు. దొర పాల్గొన్నారు.